


# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సోమవారం 29 డిసెంబర్ 2025 పేజీలు 8


# పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం.

**- 6 కోట్ల 30 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన.**

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.**

**కల్వకుర్తి సూర్య న్యూస్ :** పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో 10 లక్షలతో





ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు, సిలార్ పల్లి లో అమృత్ 2.0 నిధులతో ఈదుల చెరువు రేజువనేషన్ చేయుటకు 220.59 కోట్లతో శంకుస్థాపన చేశారు, మూడు కోట్లు నాగరాభివృద్ధి నిధులతో 7, 10, 11, 12,13,14, 15,16,17,18,19, 20, 21,22 వ వార్డులలో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు, అదేవిధంగా ఎల్లికల్ రోడ్డులో కోటి రూపాయలతో కల్వర్టు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 15 కోట్ల రూపాయలతో కల్వకుర్తి పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంక్షేమం అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు, మహిళా సంఘాలకు రుణాలు, పేదలకు అనేక సంక్షేమ ఫలాలు అందిస్తూ ప్రభుత్వం అండగా ఉందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల సంక్షేమ ప్రభుత్వం అన్నారు, కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు, ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, కమిషనర్ మహమ్మద్ షేక్, ఏఈ షబ్బీర్ అహ్మద్, నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, షాన్ వాజ్ ఖాన్, భూపతిరెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, రమ కాంత్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, గోరేటి శ్రీను, ఎజాస్, చిగులపల్లి శ్రీధర్, చిన్న, పాండురంగారెడ్డి, సంతు యాదవ్, రామరాజు, జమ్ముల శ్రీకాంత్, ప్రవీణ్, రామకృష్ణ, ఆరిఫ్, జంగారెడ్డిపల్లి సర్పంచ్ కృష్ణారెడ్డి, జీడిపల్లి సర్పంచ్ ఆంజనేయులు, వర్కల భాస్కర్ రెడ్డి, సైదులు, దామోదర్ గౌడ్, రాకేష్, పుట్ట శేఖర్, సిత్తారి శ్రీను, గణేష్, రవీందర్,





పడకంటి వెంకటేష్, దున్న సురేష్, తదితరులు ఉన్నారు.

# గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో అయిజ విద్యార్థినుల ప్రభంజనం

**- కూచిపూడి నృత్య ప్రదర్శనలో సత్తా చాటిన 17 మంది కళాకారులు**

**ఐజ సూర్య న్యూస్ :** హైదరాబాద్ వేదికగా జరిగిన అంతర్జాతీయ స్థాయి కూచిపూడి నృత్య ప్రదర్శనలో జోగులాంబ గద్వాల జిల్లా, అయిజ పట్టణానికి చెందిన విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించుకున్నారు. ‘కూచిపూడి కళావైభవం’ భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ‘కూచిపూడి కళావైభవం’ పేరుతో భారీ నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాలతో పాటు విదేశాల నుంచి సుమారు 7,209 మంది నృత్య కళాకారులు పాల్గొని ఏకకాలంలో ప్రదర్శన ఇచ్చారు. గిన్నిస్ బుక్ ప్రతినిధుల సమక్షంలో జరిగిన ఈ ప్రదర్శన ప్రపంచ రికార్డుగా నమోదైంది. ఈ చారిత్రాత్మక ప్రదర్శనలో అయిజ పట్టణానికి చెందిన 17 మంది విద్యార్థినులు పాల్గొని తమ నైపుణ్యాన్ని చాటారు. గద్వాలకు చెందిన ప్రముఖ నృత్య శిక్షకురాలు దివ్య వద్ద వీరు శిక్షణ పొందారు. క్రమశిక్షణతో కూడిన సాధన, నృత్యంపై ఉన్న మక్కువతో ఈ అంతర్జాతీయ వేదికపై వారు రాణించి గిన్నిస్ రికార్డు సర్టిఫికెట్లను కైవసం చేసుకున్నారు. అయిజ విద్యార్థినులు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడంపై పట్టణ ప్రజలు, విద్యాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇంతటి ఘనత సాధించిన విద్యార్థినులను, వారికి శిక్షణనిచ్చిన గురువు దివ్యను పలువురు అభినందించారు. వీరు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పట్టణ ప్రముఖులు ఆకాంక్షించారు.





# ఏపీకే ఫైల్స్, తెలియని వెబ్సైట్లతో జాగ్రత్తగా ఉండాలి. - జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** ప్రస్తుత సమాజంలో సైబర్ నేరగాళ్లు నూతన పద్ధతు లను ఉపయోగించి ప్రజలను మోసగిస్తున్న సందర్భంలో నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రజలందరికీ అవగాహన, అప్రమత్తతతోనే సైబర్ నేరాలను అడ్డుకోగ లమని ఒక ప్రకటన తెలియ జేశారు. ప్రస్తుతం సమాజంలో ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లు, స్టాక్ మార్కెటింగ్ అంటూ లాభాలు చూపిస్తామంటూ ప్రైవేటు వ్యక్తులు చేస్తున్న మోసాలు సామాన్య ప్రజలకు తెలియాలని అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుం దని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా వాట్సాప్ నందు టెలిగ్రామ్ నందు సోషల్ మీడియాలలో ఏపీకే ఫైల్స్ రావడం వాటి ద్వారా మొబైల్ కంట్రోల్ సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లడం లాంటి సంభవిస్తుందని వాటిని అడ్డుకోవడానికి అప్రమత్తత ప్రధానాస్త్రంగా ఉంటుందని తెలిపారు. ఒకవేళ మోసగాళ్ల చేత మోసపోయినట్లయితే వెంటనే (గోల్డెన్ హవర్) లో జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ లో ఫిర్యాదు చేయడం మొదటి కర్తవ్యం గా వ్యవహరిస్తుందని తెలిపారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్ నేరస్తులు వినియోగి స్తున్న నూతన పద్ధతులు



ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, యూపీఐ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, నకిలీ వెబ్సైట్లు, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ లాంటిది జరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ ముఖ్యంగా యువత మాయమాటలకు నమ్మి మోసపోకుండా ఉండా లని తెలిపారు. సైబర్ క్రైమ్ నేరగాళ్లు వినియోగిస్తున్న పద్ధతిని తెలియజేస్తూ ఇన్వె స్ట్మెంట్ ఫ్రాడ్లు ముఖ్యంగా డబ్బులను వారి సొంత వెబ్సై ట్ ల లో ఇన్వెస్ట్మెంట్ చేసిన దానికన్నా ఎక్కువగా చూపి స్తారని ఒకవేళ డబ్బులను తీయాలి అనుకుంటే రాకుం డా ఉంటాయని తెలియచే శారు.జిల్లా పరిధిలో ప్రజలకు సైబర్ నేరాల పైన విస్తృతంగా అవగాహన కార్యక్రమలు నిర్వహించాలని పోలీసు అధికారులకు తెలిపారు.

# దండం చెరువు ద్వారా పంట పొలాలకు నీటి విడుదల..



**కోస్గి సూర్య న్యూస్:** సుమారు 30 సంవత్సరాలుగా నిండని దండం చెరువు ఎట్టకేలకు నిండడంతో పంటపొలాలు నీటి విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం కోస్గి మండలం సర్జఖాన్ పెట్ సమీపంలోని దండం చెరువు పూర్తి స్థాయిలో నిండడంతో తొగపూర్ గ్రామం,కోస్గి పట్టణ పంట పొలాలకు నీటిని విడుదల చేసారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నాగులపల్లి నరేందర్,కోడిగంటి హరికుమార్,వెంకటయ్య తదితరులు వరి పంటలకు చెరువు తూము నుండి నీళ్లను విడుదల చేసారు.అంతకుముందు చెరువు అనకట్టపై వెలసిన మైసమ్మ అమ్మవారికి,తూము దగ్గర పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి రైతు పొలాలకు నీళ్లను అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చాలా ఏళ్లుగా నిండని దండం చెరువు పూర్తి స్థాయి నీటి మట్టంకు చేరడంతో రబీ సీజన్ కు వరి పంట వేసే రైతులకు కాలువల ద్వారా సాగు కోసం నీటిని అందించడం జరుగుతుందని అన్నారు. దండం చెరువు పూర్తిగా నిండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అనుమతితోనే రైతులకు పంటల సాగుకు నీళ్లను అందించామని వారు తెలిపారు. ఈసందర్భంగా రైతులు,ప్రజలు పాల్గొన్నారు.

## మార్కెట్ కు భారీగా వరి ధాన్యం

**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని బాలాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు ఆదివారం ఒక్కరోజు భారీగా 21,086బస్తాల వరి సన్నరకం(ఆర్ఎన్ఆర్)ధాన్యం రావడం జరిగింది.క్వింటాకు గరిష్టంగా రూ.2,790ధర లభించగా,క్వింటాకు కనిష్టంగా రూ.1,511ధర పలికినట్లు మార్కెట్ కార్యదర్శి రమేష్ కుమార్ తెలిపారు.

## బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ప్రకృతి వైద్య చికిత్స



**గద్వాల సూర్య ప్రతినిధి:** గద్వాల జిల్లా కేంద్రంలోని అమృత్ కుంజి పీస్ పార్క్ న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో ఆదివారం ప్రకృతి వైద్య చికిత్స శిబిరం గద్వాల సీఐ టంగుటూరి శ్రీను ప్రారంభించారు. బ్రహ్మకుమారీస్ రాజయోగ సేవా కేంద్రం ఆధ్వర్యంలో ప్రకృతి వైద్య చికిత్స అయిన మోకాళ్ళ నొప్పులు, నడుము, కీళ్ల నొప్పులు తింటి నొప్పి థైరాయిడ్ మేరీకోసిన్ తదితర సమస్యలకు మందులు లేకుండా చికిత్సలు నిర్వహించారు. బ్రహ్మకుమారి సంస్థ నిర్వాహకురాలు మంజుల మాట్లాడుతూ ఆక్యు ప్రెషర్ సుజోకు క్రాపింగ్ వైబ్రేషన్ తెరపి తో అనేక వ్యాధులు మందులు లేకుండా చికిత్స చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీఐ శ్రీను మాట్లాడుతూ ప్రకృతి చికిత్స ద్వారా ఐదు రోజులలో ఏదో ఒక రోజు మందులు లేకుండా చికిత్స శిబిరాన్ని సందర్శించి వ్యాధులను నయం చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ అధ్యక్షులు అయ్యప్ప రెడ్డి పరమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన వార్డు నెంబర్ సభ్యులను సన్మానించిన ఎమ్మెల్యే



**గద్వాల సూర్య ప్రతినిధి:** ఆదివారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల భాగంగా గద్వాల మండలం పరిధిలోని అనంతపురం గ్రామం పంచాయతీ ఎన్నికలలో 5 మంది వార్డు నెంబర్ సభ్యులు గెలుపొందారు సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు జరిగినది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, నాయకులు రాంబాబు, జయరాం రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేకుల షెడ్లలో ప్రైవేట్ పాఠశాల.. మూత్రశాలలు మరుగుదొడ్లు కరువు.









**సూర్య ఉండవెల్లి న్యూస్ :** ప్రైవేటు పాఠశాల యజమాను లు సౌకర్యాలు వసతులు లేకుండానే. ఆదాయమే ధ్యేయంగా ప్రైవేటు పాఠశాల ఏర్పాటు చేసుకొని సంపాదన కొనసాగిస్తున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో. ప్రైవేటు పాఠశాల యజమానులు ఆడింది ఆట పాడింది పాట లాగా పాఠశాలలో కొనసాగిస్తారు. వివరాల్లోకి వెళితే. ఉండవల్లి మండల పరిధిలోని తక్కశిల గ్రామం లోని వైష్ణవి స్కూలు దుస్థితి. విద్యార్థులకు మూత్రశాలలో మరుగుదొడ్లు నీటి సౌకర్యాలు లేకపోవడంతో ఆరు బెట్టనే మూత్ర విసర్జన చేసే పరిస్థితి ఏర్పడింది. ఇరుకు ఇబ్బందులు పాఠశాల నడుపుతూ రేకుల షెడ్లలో తరగతి గదిలో ఏర్పాటు చేసి విద్యాబోధనలో నడుస్తున్నాయి. అర్హత లేని టీచర్లను తక్కువ జీతాలు తో ఏర్పాటు చేసి పాఠశాల నడుపుతున్నారు. సమీప దూర గ్రామాల్లోని విద్యార్థులను బస్సు ద్వారా తీసుకురావడానికి సంవత్సరానికి 30,000 వరకు వసూలు చేస్తున్నారు. ఎల్కేజీ యూకేజీ పేరుతో ఇంగ్లీష్ మీడియం బోధనలు వంటి వాటికి తల్లిదండ్రుల ఆకర్షలై. ప్రైవేట్ స్కూల్ వైపు మలుపుతున్నారు. ఫలితం ఆశించినత లేకపోవడంతో ప్రైవేటు పాఠశాలలను తక్కశిల వైష్ణవి విద్యార్థుల తల్లిదండ్రులు అసంతృప్తిని వ్యక్తపరుస్తున్నారు. పుస్తకాల్లో నోటుబుక్కులు యూనిఫామ్ ఫంక్షన్లో కోచింగ్ సెంటర్లు వంటివి ఏర్పాటు చేసి విద్యార్థుల నుంచి సొమ్ము వసూలు చేస్తున్నారు. వీటి కి అదనంగా వసూలు చేయడం వలన స్కూల్ ఫీజు తో పాటు అదనంగా భారం పడుతుంది. వైష్ణవి వైష్ణవి స్కూల్లోనూ ఎల్ కేజీ నుంచి పై తరగతులు ఉన్న తగినంత సిబ్బంది సిబ్బంది లేకపోవడంతో తూతూ మంత్రంగా సాగుతున్నాయి. వైష్ణవి పాఠశాలలోనూ సుమారు 300 మంది విద్యార్థులు ఏడవ తరగతి వరకు బోధనలు కొనసాగిస్తున్నారు. సరైన వసతులు లేకపోవడంతో చెట్ల కింద మట్టి నేల మీద కూర్చోబెట్టి విద్యా బోధనలు చేస్తున్నారు. పాఠశాల ఆవరణంలో అపరిశుభ్రంగా మారి చెత్త చెదారంతో నిండి ఉన్నది. విద్యార్థులకు మధ్యాహ్నవేళలో మంచి నీళ్లు కూడా నోచుకోని దుస్థితి ఉన్నది. ఇప్పటికైనా సంబంధాధికారులు స్పందించి వైష్ణ పాఠశాలలోనే అరకొర వసతులు పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

# పార్టీజెండా మోసిన వారికి అండగా ఉంటాం

**- డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్**

**- ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం - ఎమ్మెలే. జి.మధుసూదన్ రెడ్డి**





**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** పార్టీకి జెండా మోసిన వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అన్నారు.. కాంగ్రెస్ పార్టీలో గ్రూపులకు తావు లేదని, వ్యక్తులు కాదని పార్టీ ముఖ్యమని డీసిసి అధ్యక్షులు అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పార్టీ జెండాన్ని డీసీసీ అధ్యక్షులు ఆవిష్కరించారు. సమావేశంలో డీసీసీ అధ్యక్షులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా పనిచేద్దామని కోరారు. గ్రూపుల తగాదాలకు పోవద్దన్నారు. ఎవరైతే గ్రూపులు పెట్టాలనుకుంటే పక్కకు వెళ్లి గ్రూపులు పెట్టుకోవాలన్నారు. పార్టీ ఆఫీస్ కు రావద్దని ఏ నాయకుడైన మీకు సూచిస్తే నాకు దరఖాస్తు ఇవ్వండి వారిపై యాక్షన్ తీసుకుంటామన్నారు. నా సొంత నిర్ణయం ఏమీ ఉండదని, కమిటీ పార్టీ నిర్ణయిస్తుందన్నారు. ఆసక్తిగల వారి నుంచి దరఖాస్తులు తీసుకుంటామని, వారిపేరుపై సర్వే చేయించి సర్వేలో ఎవరి పేరు అయితే బాగుంటుందో స్థానం కల్పిస్తామన్నారు. సీనియర్ కార్యకర్తలు సర్వేలో రెండోస్థానంలో ఉన్నా వారికి టికెట్ ఇచ్చే ప్రయత్నం చేస్తామని అన్నారు. పార్టీ జెండాలు మోసిన వారికి అండగా ఉంటామని అన్నారు. పార్టీ కార్యాలయం నుంచి అశోక్టాకీస్ చౌరస్తాలోని గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో మహాత్మాగాంధీ పేరు. తీసివేయదాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు డీసీసీ అధ్యక్షులు అన్నారు. **ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం :** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ వలసలను అరికట్టి, పేదరికాన్ని తగ్గించి స్థానికంగానే ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో యూపీఏ ప్రభుత్వం ఉపాధిహామీ పథకం తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ పథకంలో మహాత్మాగాంధీ పేరును తొలగించడం సరికాదన్నారు. టీజీఎంఎఫ్సి చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి సభ్యుడిగా ఉండడం చాలా గర్వంగా ఉందన్నారు. అన్ని వర్గాల అభివృద్ధికి పాటుపడేది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అనిత మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, నాయకులు చంద్రకుమార్ గౌడ్, దుష్యంత్ రెడ్డి వినోద్ కుమార్, జహీర్ అఖ్తర్, సురేందర్ రెడ్డి, అమరెందర్ రాజు, సీజీ బెనహర్, సిరాజ్ ఖాద్రీ, వసంత, రాఘవేందర్ రాజు, మినాజ్, శివంత్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, అజ్మత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# 18 వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి : సీఐటీయు పిలుపు




**గద్వాల్ సూర్య ప్రతినిధి:** విశాఖపట్నంలో జరిగే సిఐటియు 18 వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా అధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని స్థానిక సిఐటియు కార్యాలయంలో రవాణా రంగ కార్మికులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు 18వ అఖిల భారత మహాసభలు విశాఖపట్నంలో ఈ నెల 31 నుండి 2026 జనవరి 4 వరకు జరుగుతాయని,జనవరి 4న కార్మిక వర్గ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. గత నాలుగున్నర దశాబ్దాలుగా సిఐటియు ఐక్యత, పోరాటం నినాదాలుగా కార్మిక వర్గ హక్కులపై రాజీలేని సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. పాలకులు తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెల నిర్వహణలో క్రియాశీలక పాత్ర పోషించిందని తెలిపారు. మహాసభలలో గత మూడు సంవత్సరాల కాలంలో కార్మిక హక్కులకై సాగించిన పోరాటాలు, విజయాలను సమీక్షించుకొని,కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక విధానాలైన కార్మికులకు వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితులకు సంబంధించిన 29 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చడం,రవాణా రంగ కార్మికుల హక్కులకు తీవ్ర విఘాతం కలిగేలా తీసుకువచ్చిన మోటార్ వెహికల్ చట్టం- 2019, ప్రభుత్వ రంగ సంస్థలలో పెట్టుబడులను ఉపసంహరించడం,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం, కనీస వేతనాలు అమలు చేయకపోవడం,కార్మికుల ఉపాధికి హామీ ఇవ్వకపోవడం వంటి అనేక అంశాలను చర్చించి భవిష్యత్ కార్మిక వర్గ ఉద్యమానికి కీలక నిర్ణయాలు తీసుకొనున్నారని తెలిపారు. 4వ తేదీన జరిగే బహిరంగ సభకు జిల్లాలోని కార్మిక వర్గం అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రవాణా రంగ కార్మికులు అశోక్, దేవరాజ్,అడివి రాజు, రాముడు, బాలరాజు,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ లో ప్రీ క్వార్టర్ ఫైనల్ చేరిన నారాయణపేట జట్టు



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** కరీంనగర్ లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి 72వ తెలంగాణ రాష్ట్ర స్త్రీ,పురుష కబడ్డీ టోర్నమెంట్లో నారాయణపేట పురుషుల జట్టు ప్రీకార్టర్ ఫైనల్ చేరుకుంది. ఫైనల్ వరకు రాణించి విజేతగా నిలవాలని కోచ్ లు జిల్లా ప్రజలు ఆకాంక్షించారు.

## నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్ ఉపసర్పంచ్ మరియు వార్డ్ నెంబర్ల కు ఆత్మీయ సన్మానం చేసి ఎమ్మెల్యే



**గద్వాల సూర్య ప్రతినిధి :** గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల నియోజకవర్గం లో గట్టు మండల వివిధ గ్రామపంచాయతీ లో సర్పంచులు గా గెలుపొందిన సర్పంచులకు ఉప సర్పంచ్ లకు వార్డు మెంబర్లు లకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి నూతనంగా ఎన్నికైన సర్పంచులకు, ఉప సర్పంచ్ లకు, వార్డ్ మెంబర్స్ మెమొంటో, శాలువా కప్పి,ఎస్ డి ఎఫ్ ద్వారా తారా పురం గ్రామానికి ప్రొసీడింగ్స్ పత్రాలను -2 లక్ష రూపాయలు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా సర్పంచులు సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, సర్పంచ్ తూం కృష్ణ రెడ్డి నాయకులు విక్రమ్ సింహారెడ్డి, మాజీ కౌన్సిలర్ నరహరి గౌడ్, నాయకులు ఆంజనేయులు కురుమన్న నాగులు యాదవ్, రామాంజనేయులు , జనార్ధన్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఈజీఎస్ కంప్యూటర్ ఆపరేటర్ మృతి



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పనుల కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్ కుమార్(38)ఆదివారం గుండెపోటుతో మరణించారు. సహ ఉద్యోగులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్ నగర్ లోని క్రిస్టియన్ కాలనీకి చెందిన ప్రవీణ్ కుమార్ గత ఎనిమిది సంవత్సరాలుగా మండల కేంద్రంలో కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్నారు. కాగా ఆదివారం ఉదయం గుండెపోటు రావడంతో హైదరాబాద్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో ప్రవీణ్ కుమార్ మరణించడం జరిగింది. ప్రవీణ్ కుమారుడు భార్య,కూతురు,కుమారుడు కలరు. ప్రవీణ్ కుమార్ మృతి పట్ల మండలానికి చెందిన ఎంపీడీవో జయరాం నాయక్,ఎంపీఓ భద్రూ నాయక్,ఏపీఓ జ్యోతి,మాజీ ఎంపీపీ శ్రీనివాస్,టెక్నికల్ అసిస్టెంట్స్,ఫీల్డ్ అసిస్టెంట్స్ పలువురు నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## దిగ్విజయ్ కామెంట్ బిజెపి కి బూస్ట్
## కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది నందు నామాజీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** కాంగ్రెస్ జాతీయ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ చేసిన కామెంట్ బిజెపి కి బూస్ట్ గా మారుతుందని కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిజెపి ఆర్ ఎస్ ఎస్ ల సంస్థాగత బలం అద్భుతమని సామాన్య కార్యకర్త ముఖ్యమంత్రి,ప్రధాన మంత్రి కాగలరని దిగ్విజయ్ సింగ్ వాస్తవం తెలిపారని అన్నారు. కాంగ్రెస్ లో ఆపరిస్తితి లేదని కుండ బద్దలు కొట్టడం అభినంద నియం అని అన్నారు. దిగ్విజయ్ సింగ్ చేసిన కామెంట్ బిజెపి కి బూస్ట్ గా మారుతుందని అన్నారు. ఇకనైనా కాంగ్రెస్ నాయకులు అబద్ధాలు ప్రచారం చేయకుం డా వాస్తవం గ్రహించాలని హితవు పలికారు.

# క్రీడలకు గత కేసీఆర్ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇచ్చింది

**- రెండవ రోజు ఓపెన్ టు ఆల్ కబడ్డీ టోర్నమెంట్ ను ప్రారంభించిన బాసు హనుమంతు నాయుడు**



**గట్టు సూర్య న్యూస్ :** క్రీడల్లో గెలుపోటములు సహజమని క్రీడాకారులు స్నేహపూర్వకంగా క్రీడల్లో పాల్గొనాలని బాసు హనుమంతు నాయుడు అన్నారు. ఆదివారం గద్వాల నియోజకవర్గం గట్టు మండలం ఇందువాసి గ్రామంలో క్రిస్మస్ మరియు నూతన సంవత్సరం సందర్భంగా నిర్వహించిన ఓపెన్ టు ఆల్ కబడ్డీ టోర్నమెంట్ను రెండవ రోజు కొబ్బరికాయ కొట్టి, టాస్ వేసి,టోర్నమెంట్ను ప్రారంభించారు. అనంతరం, క్రీడాకారులతో కొద్దిసేపు కబడ్డీ ఆడారు. అదే విధంగా బాసు హనుమంతు నాయుడుని గ్రామ సర్పంచ్ మరియు పార్టీ నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ మరియు నూతన సంవత్సర సందర్భంగా ఇందువాసి గ్రామంలో కబడి టోర్నమెంట్ నిర్వహించడం చాలా సంతోషకరమని అన్నారు. క్రీడల్లో గెలిచినా ఓడినా సమానమే అన్నారు. ఓటమి అనేది విజయానికి నాంది అన్నారు. క్రీడలకు గత కేసీఆర్ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రతీ ఒక్కరూ స్నేహ బావాలను అలవర్చుకుంటూ క్రీడల్లో పాల్గొనాలన్నారు. ప్రతీ ఏటా ఇక్కడ క్రీ డలను నిర్వహించడం చాలా గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుధీర్ గౌడ్,నూర్ పాషా,కిష్టప్ప,మద్దిలేటి,నిక్కీ జమన్న, ఆంజనేయులు,నాయబై రమేష్, స్వాగల బస్వరాజు, ఆర్.ఇంజన్న, ఎం.నాగరాజు నాయుడు,సిరికి, ఇంజన్న, తిమ్మప్ప, రవి, హనుమంతు, సేదన్న,మరియు గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంబటిపల్లి సర్పంచ్ శ్రీవాణి హనుమంత్ రెడ్డి దంపతులను సన్మానించిన కేటీఆర్





**లింగాల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అంబటిపల్లి సర్పంచ్ జంబూల శ్రీవాణి ఆమె భర్త మాజీ సింగిల్ విండో అధ్యక్షులు హనుమంతు రెడ్డి దంపతులను బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు కేటీఆర్ ఆదివారం ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన స్థానిక పంచాయతీ ఎన్నికల్లో అంబటిపల్లి సర్పంచ్ గా జంబుల శ్రీవాణి 690 ఓట్లతో రికార్డ్ స్థాయిలో బ్రహ్మాండమైన మెజార్టీతో గెలవడంతో 12 వార్డులకు గాను బిఆర్ఎస్ మద్దతుదారులు స్వాధీనం చేసుకున్నట్లు అదేవిధంగా ఇటీవలనే సింగల్ విండో అధ్యక్షులు గా పదవి విరమణ పొందిన మాజీ సింగిల్ విండో అధ్యక్షులు జంబుల హనుమంత్ రెడ్డి చేస్తున్న ప్రజాసేవ గూర్చి బిఆర్ఎస్ అచ్చంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మర్రి జనార్దన్ రెడ్డి ద్వారా కేటీఆర్ తెలుసుకుని వారిని అభినందించారు. గత 50 ఏళ్లుగా మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు వెంకట్ రెడ్డి మార్గదర్శకంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు యువ నాయకుడు హనుమంత్ రెడ్డి, తో పాటు జంబుల కుటుంబ సభ్యులు ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తూ ఉండడం, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో చేపట్టిన అభివృద్ధి పనులు, పార్టీ శ్రేణులు, నాయకులు, తమ శ్రేయోభిలాషులు అంకితభావంతో పనిచేయడం వల్ల తన గెలుపుకు దోహదపడ్డాయని అంబటిపల్లి సర్పంచ్ శ్రీవాణి హనుమంత్ రెడ్డి కెటిఆర్ కు వివరించారు. లింగాల మండలంలో ప్రధానమైన గ్రామాలలో బి ఆర్ఎస్ ప్రభంజనం సృష్టించిందని మాజీ సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి కేటీఆర్కు వివరించారు. భాధ్యతలు విస్మరించకుండా సేవ చేస్తున్న వారిని ప్రజలు గుండెల్లో ఉంచుకుంటారని మండలంలో బిఆర్ఎస్ పటిష్టం చేస్తూ పూర్వ వైభవానికి కృషి చేయాలని మార్గానిర్దేశం చేసినట్లు ఆయన వెల్లడించారు.

# అశేష జనవాహిని మధ్య మాజీ సైనికుడు సంజీవ్ అంత్యక్రియలు
## - కన్నీరులో మునిగిన కొత్తపల్లి





**మాగనూర్ సూర్య న్యూస్ :** మండలంలోని కొత్తపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. దేశ సేవకై ప్రాణాలర్పించేందుకు వెనకాడని ఒక సైనికుడు రోడ్డు ప్రమాద రూపంలో అకాల మరణం చెందడం ఆ ప్రాంత ప్రజలను, ముఖ్యంగా యువతను కలచివేసింది. కొత్తపల్లి గ్రామానికి చెందిన తాయికోటి అనంతమ్మ, మారెప్పల మూడవ సంతానమైన తాయికోటి సంజీవ్(41), దళిత కుటుంబంలో పుట్టి బాల్యం నుండి ఎన్నో కష్టాలను అనుభవించారు. పేదరికాన్ని అధిగమిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యాభ్యాసాన్ని పూర్తి చేసిన ఆయన తన పట్టుదలతో భారత సైన్యంలో చేరి దేశానికి సేవలందించారు. కొంతకాలం క్రితం వ్యక్తిగత కారణాలతో తన ఉద్యోగానికి రాజీనామా చేసిన సంజీవ్ 2020లో స్కాలర్స్ డిఫెన్స్ అకాడమీ ఏర్పాటు చేసి యువతకు ఉచిత ఆర్మీ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసి ఎందరో యువకులను దేశ సేవ వైపు ఆసక్తి కలిగేలా చేసిన సంజీవ్ ఈనెల 22న సొంత పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మక్తల్ చందాపూర్ సమీపంలో టిప్పర్ వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. తలకు బలమైన గాయం కావడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, అక్కడ మృత్యువుతో పోరాడుతూ శనివారం ఆయన తుదిశ్వాస విడిచారు. ఆదివారం మక్తల్‌లో పోస్టుమార్టం పూర్తయ్యాక సంజీవ్ పార్థివ దేహాన్ని స్వగ్రామం కొత్తపల్లికి తీసుకువస్తుండగా నియోజకవర్గంలోని ప్రజలు, యువకులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. దారిపొడవునా వందలాది బైక్‌లు, వాహనాలతో యువత నివాళులర్పిస్తూ పార్థివ దేహాన్ని అనుసరించారు. సంజీవ్ మరణవార్తతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొనగా, సాయంత్రం 5 గంటల సమయంలో కుటుంబ సభ్యులు, గ్రామస్తుల కన్నీటి వీడ్కోలు మధ్య అంత్యక్రియలు ముగిశాయి. దేశ సైనికుడిగా సేవలందించి, ఇంత చిన్న వయసులోనే రోడ్డు ప్రమాదానికి గురై మరణించడం పట్ల గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రధాని మన్ కీ బాత్ వీక్షించిన బిజెపి నాయకులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** దేశ ప్రధాని నరేంద్రమోడీ ఆదివారం నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని నారాయణపేట జిల్లా కేంద్రంలో బిజెపి నాయకులు వీక్షించారు. జిల్లా బిజెపి అద్యక్షుడు సత్య యాదవ్ నివాసంలో నాయకులు మన్ కీ బాత్ ను వీక్షించారు. ఈ సందర్బంగా జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ మాట్లాడుతూ అన్ని అంశాలపై ప్రతి నెలకు ఒకసారి ప్రజలతో మమేకమై మాట్లాడే ఏకైక ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ప్రజలతో మాట్లాడుతు ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని వాటి అనుగుణంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మిర్చి వెంకటయ్య,శ్రీనివాస్ రెడ్డి,గోపాల్ యాదవ్,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
29 డిసెంబర్ 2025

## ఉపాధి హామీ నిర్వీర్యానికి కేంద్రం కుట్ర: గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి



**గండీడ్ మేజర్ న్యూస్:** 2005 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం వీబీ-జీ రామ్ జీ 2025 చట్టం తీసుకువచ్చి జాతిపిత మహాత్మా గాంధీ పేరు తొలగింపుకు వ్యతిరేకంగా గండీడ్ మండల కేంద్రంతో పాటు, అన్ని గ్రామాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి,గండీడ్ సర్పంచి భగవంతు రెడ్డి, బీసీ నాయకులు వెంకన్న గౌడ్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి ఉపాధి కూలీలకు నష్టం కలిగించడానికి కొత్త చట్టం తీసుకురావడం జరిగిందని. బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకే కొమ్ముకాస్తుందని పేద ప్రజలను పట్టించుకోవడం లేదు అన్నారు.ఈ కార్యక్రమంలో గండీడ్ ఉపసర్పంచ్ గుమడాల చెన్నప్ప,ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆశన్న,మాజీ ఎంపిటిసి బాలయ్య, గండీడ్ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు ర్యాకం కేశవులు,సుదర్శన్ రావు, జగన్ గౌడ్,వెంకటయ్య, వెంకటేష్,విజయ్ భాస్కర్ రెడ్డి,మల్లయ్య,మొర వెంకటయ్య,రాఘవేంద్ర చారి,రాము తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం



**ఆత్మకూరు/ మేజర్ న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో ఆదివారం శ్రీ హరిహర పుత్రా అయ్యప్ప స్వామి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లగొండ శ్రీనివాసులు తన కుమార్తె శ్రీజ పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప స్వాములకు శివ స్వాములకు అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్వాములు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో జీవించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసిరాజు, పుల్లరి గణేష్ ,వడ్డేమన్యం, హరీష్ గౌడ్ ,బుచ్చన్న ,విష్ణు ,కరణ్ లాల్ ,మేదరి శ్రీనివాసులు ,అయ్యప్ప గురు స్వాములు ,శివ స్వాములు పాల్గొన్నారు.

## పోతేపల్లి సర్పంచ్ కొండల్ యాదవ్ నీ సన్మానించిన కేటీఆర్..



వెల్దండ సూర్య న్యూస్ : ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ఎస్ ఘన విజయం సాధించిన మండల పరిధిలోని పోతే పల్లి గ్రామ సర్పంచ్ కొండల్ యాదవ్ ను ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగిన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో కే.టీ.ఆర్. కొండల్ యాదవ్ ను ఆయన ప్రత్యేకంగా సన్మానించి అభినందించాడు. ముందు ముందు మీ గ్రామానికి ఎలాంటి అవసరం ఉన్న నీ వెంట నేను ఉంటానని ఆయన హామీ ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు.

## స్వాతంత్రం కోసం పోరాడినది కాంగ్రెస్ పార్టీ ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**ఆత్మకూరు /మేజర్ న్యూస్:** స్వాతంత్రం కోసం పోరాడినది కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ విగ్రహం దగ్గర కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ దేశ స్వాతంత్రం కోసం కృషి చేసినదని గుర్తు చేశారు అదేవిధంగా బ్యాంకులను జాతీయం చేసినది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ స్థాపించిన పథకాలు ఇప్పటికీ అమలు అవుతున్నాయని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ ,పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసిరాజు, బుచ్చన్న ఈర్లదిన్నె శ్రీనివాసులు గాలి పంపు శ్రీనివాసులు, మహేష్ షబ్బీర్ మొబైల్ కాజా, కొత్తపల్లి వెంకటేష్, ట్యాంకు ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ ను బిజెపి నాయకులతో కలిసి వీక్షించిన

### - బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు

**గద్వాల సూర్య ప్రతినిధి:** ఆదివారం గద్వాల జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 129వ మంకీ బాత్ కార్యక్రమాన్ని బిజెపి నాయకులతో కలిసి జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు వీక్షించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ క్రీడల పరంగా, భారత పురుషుల క్రికెట్ జట్టు కొత్త ఆశలు, కొత్త సంకల్పంతో 2026లోకి అడుగు పెడుతున్నామని ప్రధాని నరేంద్రమోడీ గారు అన్నారు. మహిళల క్రికెట్ జట్టు తొలిసారిగా ప్రపంచ కప్‌ను గెలుచుకుందని, మహిళల అంధుల %౨0 ప్రపంచ కప్‌ను గెలుచుకోవడం ద్వారా భారత్ క్రీడాకారులు చరిత్ర సృష్టించారని ప్రశంసించారు. ప్రధాని నరేంద్ర మోదీ 2025 సంవత్సరంలో భారతదేశం సాధించిన విజయ క్షణాలను గుర్తుచేసుకున్నారు. ఆపరేషన్ సిందూర్ 2025లో భారత్ సాధించిన గొప్ప విజయాన్ని ప్రస్తావించారు. దీనిని మారుతున్న భారతావనిగా అభివర్ణించిన ప్రధాని, సైనిక విజయాన్ని దేశవ్యాప్తంగా దేశభక్తిని పెంచిన ఘటనగా ప్రశంసించారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రావ్,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ,ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్, రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సభ్యుడు అనిల్, మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి, శ్రీనివాసులు,బిజెపి నాయకులు రఘు గౌడ్,మోహన్ రెడ్డి, సతీష్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రారంభమైన రాష్ట్ర స్థాయి అండర్ 14 ఎస్ జి ఎఫ్ హ్యాండ్ బాల్ క్రీడా పోటీలు.

**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా క్రీడా మైదానంలో ఆదివారం జిల్లా పాఠశాలల క్రీడా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన 69వ స్కూల్ గేమ్స్ హ్యాండ్ బాల్ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా జిల్లా గ్రంథలయ చైర్మన్ వార్ల విజయ్ కుమార్ హాజరై మాట్లాడుతూ ఆరోగ్య కర జీవన విధానానికి క్రీడలు ఎంతో ముఖ్యమని, మన జిల్లా పేరును రాష్ట్ర స్థాయిలో నిలుపలని కోరారు. చదువు తో పాటు క్రీడలు కూడా అవ సరం అని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి మాట్లాడుతూ క్రీడల ప్రాము ఖ్యత వివరించారు. జిల్లా యువజన క్రీడా అభివృద్ధి అధికారి వెంకటేష్ మాట్లా డుతూ జిల్లా లో అనేక క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. జిల్లా స్కూల్ సెక్రెటరీ శ్రీని వాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ నారాయణ పేట లో నిర్వహిం చడం అభినందనీయమని అన్నారు. క్రీడాకారులు ఈ సంవత్సరం కూడా జాతీయ స్థాయిలో ఛాంపియన్స్ గా నిలవాలని కోరారు.ఈ టోర్న మెంటులో రాష్ట్ర లోని ఉమ్మడి 10 జిల్లాలు నుండి 360 మంది క్రీడాకారులు,40 మంది కోచ్ లు, మేనేజర్ లు పాల్గొన్నారు. ఇక్కడ



ఎంపికైన విద్యార్థులు రాజస్థాన్ రాష్ట్రంలో జాతీయ స్థాయిలో పాల్గొ నవలసి ఉంటుందని టోర్న మెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి సాయినాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఓ కార్యాలయ సిబ్బంది ఉదయ భాను యాదయ్య శెట్టి, వ్యాయామఉపాధ్యాయులు , బాలరాజ్, అనంతసేన, రామకృష్ణ , రవికుమార్, రాజశేఖర్, నర్సింలు, బ సంత్ రెడ్డి, పర్వీన్ బేగం, రఘు, శశి కాంత్,నవీన్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పనుల్లో వేగం పెంచాలి.. సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి

**కోడేరు, సూర్య న్యూస్:** మండల కేంద్రంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా ఆదివారం సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి అట్టి పనులను పరిశీలిస్తూ పనుల్లో వేగం పెంచాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బీసీ కాలనీలో గత కొన్ని రోజులుగా తాగునీటి ఇబ్బంది తలెత్తడంతో మిషన్ భగీరథ పైప్ లైన్ ల లీకేజీలను మరమ్మ చేపిస్తూ ఎప్పటికప్పుడు సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి పరిశీలిస్తున్నారు. మిషన్ భగీరథ పనులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు తాగునీరు అందించాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా ఆయా వార్డుల్లోని సిసి రోడ్లపై ఎక్కడికక్కడ మట్టి కుప్పలు, చెత్తాచెదారం వేస్తుండడంతో సిసి రోడ్లు మురికి కూపాలుగా మారాయని అట్టి వాటిని పరిశుభ్రం చేయాలని డోజర్ తో పరిశుభ్రత పనులు చేయించారు. అలాగే గురుకుల పాఠశాలలో మురుగునీరు వెళ్లేందుకుగాను సమస్యగా ఉండడంతో అట్టి మురుగునీరు వెళ్లేందుకు గాను తక్షణ చర్యలు చేపట్టి పనులు చేయిస్తున్నారు. అట్టి పనులను ఆయన ఆదివారం పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పనులు పూర్తి



చేసి విద్యార్థుల ఇబ్బందులను తొలగించాలన్నారు. అదేవిధంగా ఆయా వార్డుల్లో ఇళ్ల మధ్యలో పెరిగిన కంపచెట్లను తొలగించి పరిశుభ్రం చేయించారు. ఇట్టి పనుల్లో వార్డు మెంబర్లు చాకచక్యంగా వ్యవహరించి ఎక్కడికక్కడ పారిశుద్ధ్య పనులు పూర్తి చేయించే విధంగా తోడ్పాటు అందించాలన్నారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ పార్టీ జెండా ని ఆవిష్కరించిన జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య

**గద్వాల సూర్య ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ 141వ దినోత్సవం సందర్భంగా గద్వాల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీ జెండా ను ఆవిష్కరించి కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయం నుండి భారీ బైక్ ర్యాలీ తో వెళ్లి గద్వాల పట్టణం లోని మహాత్మా గాంధీ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ మరియు బి ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సరితమ్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రైతు భరోసా, మహిళల సంక్షేమం, పేదల నివాసం, సామాజిక భద్రతా పథకాల ద్వారా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. పాలనలో పారదర్శకత, బాధ్యతతో పాటు ప్రజలతో నేరుగా మమేకమై సమస్యలను పరిష్కరించే విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తోందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే రాజకీయాల లక్ష్యమని, అధికారానికి కాదు ప్రజల సేవకే కాంగ్రెస్ పార్టీ అంకితమై ఉందని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలంటే నాయకులు, కార్యకర్తలు ప్రతి



గ్రామం లో ప్రజల మధ్య ఉండి పార్టీ విధానాలను వివరించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే 141వ ఆవిర్భావ దినోత్సవానికి నిజమైన నివాళి అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా కాంగ్రెస్ నాయకులు, పట్టణ అధ్యక్షుడు, తాజా మాజీ కౌన్సిలర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, మండల అధ్యక్షులు, నూతన సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత మంచినీటి పరిష్కారమే లక్ష్యం గా కృషి



**కోడేరు, సూర్యన్యూస్:** మండల పరిధిలోని రాజాపూర్ గ్రామంలో అమ్మ చెరువు వద్ద ఉన్న బోర్లు గత కొన్నాళ్లుగా పనిచేయకపోవడంతో తొమ్మిద వార్డు మరియు పదవ వార్డు(మహబూబ్ స్వామి మిట్ట) ప్రాంతాలకు ఉప్పునీటి బోరు ద్వారా సరఫరా జరుగుతూ ఉండేది. ఇట్టి పరిస్థితిని గమనించిన సర్పంచ్ ముద్దులగండ్ల ప్రభాకర్ వెంటనే అమ్మ చెరువు మోటర్ ను పునరుద్ధరించి సరి చేయించారు. ఆదివారం అమ్మ చెరువు వద్ద ఉన్న బోరుకు మోటర్ దింపి, తొమ్మిదవ వార్డు మరియు పదవ వార్డు మహబూబ్ స్వామి మిట్ట ప్రాంతాలకు మంచినీరు సరఫరా అయ్యే విధంగా మోటర్ కనెక్షన్ ఇచ్చి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాలక రాముడు, యండి.మాసుం, చంద్రయ్య, శేఖర్, నరసింహ, వెంకటస్వామి, మండ్ల రాజు, మబ్బు శివయ్య, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

## కూచిపూడి నృత్యంలో గిన్నిస్ రికార్డు సాధించిన మున్సిపల్ చైర్మన్ కూతురు బేబీ సహస్ర.



అచ్చంపేట సూర్య న్యూస్ : కూచిపూడి నృత్యంలో గిన్నిస్ రికార్డు హైదరాబాద్ లో గచ్చిబౌలి స్టేడియంలో నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు కూతురు బేబీ సహస్ర నృత్యంలో గిన్నిస్ రికార్డ్ సాధించింది. ఈ కార్యక్రమంలో కుటుంబంతో సహా పాల్గొన్న చైర్మన్ దంపతులు మరియు ముఖ్య అతిధులు మంత్రివర్యులు వాకిటి శ్రీహరి, కార్పొరేషన్ చైర్మన్లు శివసేన రెడ్డి, కల్వ సుజాత గుప్త పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..



**వెల్దండ సూర్య న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ జెండా ఎగరవేశారు అనంతరం కేక్ కట్ చేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని నిరంతరం ప్రజా సమస్యల కోసం కోసం పనిచేసే పార్టీ కాంగ్రెస్ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్. నాయకులు. భూపతి రెడ్డి. పర్వత్ రెడ్డి సురేందర్ రెడ్డి. వెంకటయ్య గౌడ్. ఉప సర్పంచ్ శ్రీను. కృష్ణ ముదిరాజ్. భరత్. శ్రీనివాస్ యాదవ్. పుల్లయ్య. పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షునిగా రాజు..




**వెల్దండ.సూర్య న్యూస్ :** వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షునిగా మండల పరిధిలోని తిమ్మినోని పల్లి గ్రామానికి చెందిన గండికోట .రాజు.ని నియమించారు ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాద్ లోని సుందరయ్య కళాభవన్ లో తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆయిల్ మల్లు ఆధ్వర్యంలో నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా గండికోట రాజు. మాట్లాడుతూ ఒడ్డరుల అభివృద్ధి కి కృషి చేస్తానని ప్రభుత్వ పథకాలు వడ్డేరులకు అందే విధంగా చూస్తానని ఆయన అన్నారు.

# సర్పంచ్ సొంత నిధులతో లింగాలలో అభివృద్ధి పనులకు శ్రీకారం

**- ప్రతి ఒక్కరూ పరిశుభ్రత కోసం పాటుపడాలి**

**- సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య**









**లింగాల, మేజర్ న్యూస్:** ప్రత్యేక అధికారుల పాలనలో నిధులు లేమితో అభివృద్ధి కుంటూ పడి ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగించాలనే సంకల్పబలంతో సొంత ఖర్చులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి అందరికి ఆదర్శనంగా నిలిచారు లింగాల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య. చేయాలనే తపన ఉంటే అభివృద్ధి ఆగదని లింగాల సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ భర్త పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య నిరూపించారు. పదవి లేనప్పుడు పుట్టిన ఊరికి సేవ చేయాలన్న సంకల్పంతో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుగా ప్రజల మధ్యన తిరుగుతూ సమస్యలను గుర్తించిన పూజారి వెంకటయ్య (బుడ్డయ్య) ఇటీవల ముగిసిన పంచాయతీ ఎన్నికల్లో జనరల్ మహిళ కేటగిరిలో సర్పంచ్ పోటీలో తన భార్య ఈశ్వరమ్మను నిలపగా ఆమె గెలుపొందారు. ఈశ్వరమ్మ లింగాల ప్రథమ మహిళా సర్పంచుగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పూజారి వెంకటయ్య అదే ఉత్సాహంతో తన భార్య సర్పంచ్ ఈశ్వరమ్మ తో కలిసి సొంత నిధులతో అభివృద్ధి పనులను వేగవంతం చేశారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆదివారం గ్రామంలోని వివిధ కాలనీలో పాదచారులు, వాహనదారుల ఇబ్బందులను తొలగిస్తూ అంతర్గత రోడ్లు, ప్రధాన రహదారుల ఇరువైపులా ఎపుగా, గుంపుగా పెరిగిన పిచ్చి మొక్కలను,ముళ్ల పొదలను, ఇండ్ల మధ్యన పేరుకుపోయిన చెత్తాచెదారం, పెంట కుప్పలను తన సొంత నిధులతో జెసిబిలను ఏర్పాటు చేసి తొలగించి చదును చేయించారు. దాంతో ప్రధాన రహదారులగుండా స్థానికుల రాకపోకులకు ఇబ్బందుల తొలగించారు. ప్రజల సౌకర్యార్థం నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటుచేసి సమస్యలను పరిష్కారం చూపించారు. వార్డు సభ్యులతో కలిసి గల్లీ గల్లీ తిరుగుతూ ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని త్వరితగతిన పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. 4వ 5వ వార్డుల్లో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పగిలిన భగీరథ తాగునీటి పైప్‌లైన్ మరమ్మతు పనులను పూర్తి చేయించారు. అక్కడక్కడ డ్రైనేజ్ సౌకర్యం లేక ఆగిపోయిన పారిశుద్ధ్య పనులను పూర్తి చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని మురుగునీటి కాలువలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్లు తెలిపారు. గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత కోసం పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీరాస్వామి, వార్డ్ సభ్యులు గుత్తి వెంకటయ్య, నేనావత్ వెంకట్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముక్తార్ తదితరులు పాల్గొన్నారు.

# అయిజలో 'మన్ కీ బాత్' వీక్షించిన బీజేపీ నేతలు



**ఐజ సూర్య న్యూస్ :** ప్రపంచ యవనికపై 2025 సంవత్సరం భారతదేశ కీర్తి ప్రతిష్టలు ఇనుమడించిన సంవత్సరమని, ముఖ్యంగా క్రీడారంగంలో దేశం అద్భుత ప్రగతి సాధించిందని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగించిన 129వ 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని స్థానిక నాయకులతో కలిసి ఆయన వీక్షించారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోడీ ప్రసంగంలోని ముఖ్యాంశాలను కొనియాడారు. ఈ ఏడాది భారత మహిళా క్రికెట్ జట్టు వరల్డ్ కప్ సాధించడం, ఆసియా కప్‌లో జెండా ఎగరవేయడం గర్వకారణమని, దేశం క్రీడా శక్తిగా ఎదుగుతోందని పేర్కొన్నారు. దేశ భద్రత విషయంలో రాజీ లేదని, 'ఆపరేషన్ సిందూర్' ద్వారా మన సైనికులు సాగించిన పోరాటం దేశభక్తికి నిదర్శనమని అన్నారు. వందేమాతరం గేయం 150 ఏళ్లు పూర్తి చేసుకున్నా, నేటికీ ప్రజల్లో అదే స్ఫూర్తి రగిలిస్తోందని తెలిపారు. అంతరిక్ష రంగంలో భారత పౌరుడు శుభాన్షు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరడం, సాంకేతిక రంగంలో దేశం సాధిస్తున్న అభివృద్ధి ప్రధాని దార్శనికతకు నిదర్శనమని కొనియాడారు. దేశంలో చిరుతపులుల సంఖ్య 30 దాటడం శుభసూచకమని, అయోధ్యలో ధ్వజారోహణ ప్రతి భారతీయుడికి గర్వకారణమని అన్నారు. అలాగే ప్రజలు స్వదేశీ వస్తువుల కొనుగోలుకు మొగ్గు చూపడం దేశ ఆర్థిక వ్యవస్థకు బలాన్నిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడికొండ భీమ్ సేన్ రావు, అయిజ మండలం బీజేపీ అధ్యక్షులు గోపాలకృష్ణ, నాయకులు ప్రతీప్ స్వామి, నర్సింహా, మహేష్, రఘువీరరెడ్డి మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ యూనివర్సిటీ ఎప్పుడు ప్రారంభిస్తారు

**- కామ్రేడ్ జాన్ వెస్లీ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి**



**మహబూబ్ నగర్ పియు సూర్య న్యూస్ :** ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాలమూరు యూనివర్సిటీలో క్రికెట్ రెండో ఇన్నింగ్స్ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ ఆదివారం హాజరయ్యారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన క్రీడా యూనివర్సిటీని ఎప్పుడు ప్రారంభిస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో వేగం పెంచాలని అదేవిధంగా క్రీడాకారులను ప్రోత్సహించడానికి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ముఖ్యంగా మహబూబ్నగర్ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, క్రీడా మంత్రి వాకటి శ్రీహరి, పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావులు పాలమూరు యూనివర్సిటీ ప్రగతి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేయాలని అదేవిధంగా విశ్వవిద్యాలయాలు వివక్షతలు లేకుండా విజ్ఞానానికి,పరిశోధనలు, ఉపాధినిచ్చే కేంద్రాలుగా ఉండాలంటే ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని వారు తెలిపారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని బ్యాటింగ్ చేస్తూ క్రీడాకారులను ఉత్సాహపరిచారు .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, సిఐటియు నాయకులు కిల్లె గోపాల్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భరత్, పీయూ అధ్యక్ష కార్యదర్శులు బతిని రాము,రాజేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు శేఖర్ నాయకులు రాకేశ్,పవన్,దత్తు,సుధాకర్, విజయ, మనీషా, శ్రీను, దినకర్ హనుమంతు పరమేశు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టంపై బిల్లును రద్దు చేయాలని కాంగ్రెస్ నాయకులు నిరసన



**గోపాల్ పేట సూర్య :** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పై ప్రవేశపెట్టిన వి బి జి రామ్ జి బిల్లును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర కాంగ్రెస్ నాయకులు నిరసన చేపట్టారు వనపర్తి ఎమ్మెల్యే తూడిమేగారెడ్డి పిలుపుమేరకు నిరసన చేపట్టినట్లు తెలిపారు ఈ బిల్లును వెంటనే రద్దుచేసి ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సతీష్ ఎలా రెడ్డి వెంకీ వెంకటేష్ శివన్న కొంకి రమేష్ సుధాకర్ రావు శేఖర్ మేస్త్రి బాలయ్య ఆంజనేయులు వెంకటయ్య ఎండి బాల పీర్ కొంకలి కృష్ణయ్య ధన్వాడ నాగరాజు శాంతయ్య రాములు బాలయ్య కర్రోల శ్రీరాములు వెంకటేష్ చరణ్ కుమార్ పేరి లోకా రెడ్డి ఉప సర్పంచ్ దేశి రామచంద్ర కందూర్ చంద్రయ్య వాడు మెంబర్స్ గంధం వంశీకృష్ణ బండపల్లి కురుమూర్తి కందూర్ తిరుపతయ్య యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కురుమూర్తి జోగురాజు హసన్ కమ్మరి రాజు భాను బద్రు నాయక్ తదితరులున్నారు.

## 30నశ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవం

**గోపాల్ పేట సూర్య :** గోపాలపేట మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో 30న ముక్కోటి ఏకాదశి మహోత్సవ పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడనని కార్యనిర్వాహకులు దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కరోళ్ల భాస్కర్ కోశాధికారి ఎల్ ప్రకాశం ఒక ప్రకటనలో తెలిపారు మంగళవారం ఉదయం 6 గంటలకు ఉత్తర ద్వారా దర్శనం కార్యక్రమం నిర్వహించబడును భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

### ప్రవళిక పై అత్యాచారం హత్య పై సమగ్ర విచారణ చేపట్టాలని వినతి



**పాలమూరు సూర్య న్యూస్:** మూసాపేట మండలం వేముల గ్రామంలో దళిత యువతి ప్రవళిక పై అత్యాచారం హత్య ఘటన పై సమగ్ర విచారణ చేపట్టి దోస్తులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ మాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బండి రమాకాంత్, ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్,గౌరవాధ్యక్షులు కృష్ణ, జిల్లా కార్యదర్శి అశోక్ కుమార్ న్యాయ సలహాదారులు తగిలి కృష్ణ పాల్గొన్నారు.

### విషాద వేళలో భరోసా అందించిన సర్పంచ్ కట్ట వంశీ గౌడ్. కమ్మరి సుదర్శన్ మృతి బి ఆర్ ఎస్ కు తీరని లోటు పిఎసిఎస్ కొత్తపేట చైర్మన్ కట్ట రాజేందర్ గౌడ్.



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని సాతాపూర్ గ్రామానికి చెందిన %దీ=ూ% కార్యకర్త కమ్మరి సుదర్శన్ అనారోగ్యంతో మృతి చెందడం గ్రామాన్ని విషాదంలో ముంచెత్తింది. ఈ దుర్ఘటన విషయం తెలుసుకున్న వెంటనే సాతాపూర్ గ్రామ సర్పంచ్ కట్ట వంశీ గౌడ్ ఆదివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా కొత్తపేట %ూాజూ% చైర్మన్ కట్ట రాజేందర్ గౌడ్ తొ కలిసి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేయడం ద్వారా తమ మానవీయతను చాటారు.కష్టకాలంలో నాయకులు ముందుకొచ్చి సహాయం చేయడంపై గ్రామస్తులు ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో %దీ=ూ% కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని మృతునికి నివాళులు అర్పించారు. కమ్మరి సుదర్శన్ మరణం గ్రామానికి తీరని లోటుగా మారిందని పలువురు పేర్కొన్నారు.

### ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ నాయకులు.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో మాజీ సర్పంచి బృంగి ఆనంద్ కుమార్ సహకారంతో మున్సిపాలిటీలోని పదో వార్డుకు చెందిన 50 మంది ముస్లిం యువకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం చూసి పార్టీలో చేరుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు, ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, ఎజాస్, షాన్వాస్ ఖాన్, రమ కాంత్ రెడ్డి, మసూద్, చంద్రకాంత్ రెడ్డి, రెహనా, రాహుల్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఓటమి గెలుపుకు నాంది




**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** ఓటమి గెలుపుకు నాంది అవుతుందనీ ఒడినంత మాత్రాన కుంగి పోరాదని ఎస్ ఎస్ కే సమాజ్ జాతీయ ఉపాధ్యక్షుడు,బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగు రావునామాజీ అన్నారు.నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎస్ ఎస్ కే సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన డి పి ఎల్ 5 క్రికెట్ పోటీల విజేతలకు అధికారం ఆయన బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతు ఓటమి తోనే గెలుపు సాధ్యమని అన్నారు.ఓటమికి గల కారణాలను తెలుసుకుంటేనే విజయం వరిస్తుందని అన్నారు. క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించిన క్రీడాకారులను,విజేతలను అభినందించారు.విజేతగా నిలిచిన ప్రోకో వారియర్స్ కు సమాజ్ సి ఎం సి సభ్యుడు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందు నామాజీ16 వేల666 నగదు బహుమతి,ట్రోఫీ,రన్నర్ జట్టుకు హన్మంతురావు చామకూరా 11వేల11 రూపాయల నగదు బహుమతి ట్రోఫీ అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ ,సమాజ్ పెద్దలు నారాయణరావు, నాగురావు పాల్గొన్నారు.

### క్రీడాకారులను అభినందించిన జిల్లా స్కూల్ గేమ్ సెక్రెటరీ శ్రీనివాసరెడ్డి



**మక్తల్ సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్స్ నిర్వహణ కార్యదర్శి ఉషారాణి ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి జి, శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రిటైర్డ్ పిఈటి బి. గోపాలం ఆధ్వర్యంలో ఈనెల 27న జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి సైకిల్ పోటీలలో క్రీడా నైపుణ్యతను, క్రీడా ప్రతిభను చాటిన 8 మంది బాలికలను, 8 మంది బాలురను ఎంపిక చేసి వారికి జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ శ్రీనివాసరెడ్డి ,సైకిలింగ్ అసోసియేషన్ సెక్రెటరీ బి.గోపాలం మెడల్స్ అందజేసి అభినందించారు.ఉమ్మడి జిల్లా స్థాయి సైకిలింగ్ పోటీలలో ఎంపికైన 16 మంది బాల బాలికలు ఈ నెల 29, 30 న హైదరాబాద్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జరుగు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ సైకలింగ్ పోటీలలో పాల్గొంటారని బి.గోపాలం తెలిపారు.జిల్లా సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రిటైర్మెంట్ తర్వాత గోపాలం క్రీడారంగానికి, క్రీడాకారులకు చేస్తున్న సేవ అమోఘమని ఆయన కొనియాడారు. రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి ఎంపికైన 16 మంది బాలబాలికలునవ్య, జ్యోతి, గీతిక ,ప్రణీత,, త్రివేణి, అంబిక ,అభిజ్ఞ, పూజ, మీనాక్షి, మేఘన, శశి ప్రియ, శ్రీకాంత్, నవీన్, దర్శన్, కె. శ్రీకాంత్, ఎంపికయ్యారని బి. గోపాలం తెలిపారు. రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ సైకిలింగ్ పోటీలకు ఎంపికైన బాల బాలికలను జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి గోపాలం స్కూల్కి సెకరెటరీ శ్రీనివాస్ రెడ్డి పిఈటిలు విష్ణువర్ధన్, మీనా కుమారి, రేణుక, శ్రీవాణి, స్వరూప ,మంజుల, పుష్ప, అవంతి అభినందించారు.వీరందరూ నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సైకిలింగ్ పోటీలకు ఈ నెల 28న తరలి వెళ్ళినారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ పిఈ టి బి. పుష్ప, అనిల్, ఆంజనేయులు, జానకి రాములు సైక్లింగ్ రైడర్స్ పాల్గొన్నారు.

### ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఉప్పునుంతల సూర్య న్యూస్:** కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఉప్పునుంతల మండల కేంద్రంలో శు క్రవారం ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు, డీసీసీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పిలుపు మేరకు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కట్ట అనంత రెడ్డి ఆదేశాల ప్రకారం మండల కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, యువ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

### సూపర్ స్మాష్ లీగ్ క్రికెట్ విజేత రాఘవేందర్ అవెంజర్స్ టీమ్ రన్నర్ గా డి.ఆర్.శ్రీహర్ష వారియర్స్



**ధరూర్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా నిర్వహించిన సూపర్ స్మాష్ లీగ్ క్రికెట్ విజేత రాఘ అవెంజర్స్ రన్నర్ గా డి.ఆర్.శ్రీహర్ష వారియర్స్,మూడవ బహుమతి రామిరెడ్డి ఎలెవెన్ నిలిచిన టీమ్ లకు టియూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ డి.శ్యామ్ సీల్డ్ నగదు బహుమతులు అందజేసినారు.మొదటి ప్రైజ్ మానీ డి.ఆర్.విజయ్ కుమార్ 30.000/- రెండవ ప్రైజ్ 20.000/- డి.శ్యామ్,విన్నర్,రన్నర్ బహుమతులు ఎండి.నౌషాద్ ఇవ్వడం జరిగింది.మ్యాన్ ఆఫ ద సీరీస్, మ్యాన్ ఆఫ ద మ్యాచ్ బహుమతులు అందజేసినారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టు జిల్లా అధ్యక్షుడు డి.వెంకటన్న, డి.ఆర్.శ్రీహర్ష,రాజారెడ్డి, డి.వై.రాజు,ధరూర్ రవి,సత్యన్న,మల్దకల్, బుచ్చన్న,భారత్ ఉన్నారు.

## రేపే వైకుంఠ ఏకాదశి



**రాజోలి సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం మండల కేంద్రంలోని పిలిచినటువంటి శ్రీశ్రీశ్రీ లక్ష్మివైకుంఠ నారాయణ స్వామి దేవాలయము నందు 30-12-2025 మంగళవారం రోజున వైకుంఠ ఏకాదశి సందర్భంగా రెండవ తిరుపతి గా పిలువబడే రాజోలి గ్రామ పుణ్యక్షేత్రంలో వెలిసినటువంటి శ్రీశ్రీశ్రీ లక్ష్మి వైకుంఠ నారాయణ స్వామి దేవాలయములో తెల్లవారుజామున నాలుగు గంటల నుండీ ఉత్తర ద్వారం తెరవబడును భక్త మహాశయులందరూ ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదము స్వీకరించి స్వామివారి కరుణాకటాక్షములకు పాత్రులు కాగలరని శ్రీ శ్రీ శ్రీ వైకుంఠ నారాయణ స్వామి దేవాలయ పలక మండలి వారు తెలియజేశారు భక్త మహాశయులందరికీ అల్పాహార వసతి ఏర్పాటు చేశారు ఈ సంధర్భంగా దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు భక్తులకు తగిన వసతులు కల్పించారు దూర ప్రాంతాలవారికి బస్సు సౌకర్యం కూడా ఆర్ టీ సి వారు కల్పించారు.

### ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని ఇందిరా నగర్ కమాన్ వద్ద కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం జెండాను ఆవిష్కరించారు, అదేవిధంగా బస్టాండ్ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు, వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీసింగ్, నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, భూపతిరెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, రమ కాంత్ రెడ్డి, గోరేటి శ్రీను, ఎజాస్, చిగులపల్లి సతీష్, పాండురంగారెడ్డి, వర్కాల భాస్కర్ రెడ్డి, రామరాజు, చిన్న, దామోదర్ గౌడ్, పుట్ట శేఖర్, సంతు యాదవ్, రాహుల్, జమ్ముల శ్రీకాంత్, మసూద్, సైదుల్, రవీందర్, సిత్తారి శ్రీను, ప్రవీణ్, జంగారెడ్డిపల్లి సర్పంచ్ కృష్ణారెడ్డి, జీడిపల్లి సర్పంచ్ ఆంజనేయులు, ఆరిఫ్, గణేష్, వాస శేఖర్, కల్వ రమేష్, పాపిశెట్టి శీను, రవి ఉన్నారు.

### ఎస్ జి టి యు ఉపాధ్యాయుల క్యాలెండర్ 2026 ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**గద్వాల సూర్య ప్రతినిధి:** ఆదివారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జోగులాంబ గద్వాల జిల్లా సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ (ఎస్ జి టి యు) 2026 సంవత్సర క్యాలెండర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హాజరయ్యారు. గద్వాల జిల్లా సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ (ఎస్ జి టి యు) 2026 వ సంవత్సరం క్యాలెండర్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఉపాధ్యాయులు సమస్యలు ఉపాధ్యాయుల కొరత, అదేవిధంగా ఉపాధ్యాయులు కానీ విశ్రాంతి ఉపాధ్యాయులకు కానీ హెల్త్ రియంబర్ కర్నూల్ ఆస్పత్రిలో చికిత్సలు కొరకు ప్రభుత్వం నుండి జీవో వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ విషయంలో సీఎం దృష్టికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దృష్టికి తీసుకువెళ్లి రెండు మూడు నెలలు ఈ సమస్యను పరిష్కరించే విధంగా నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం జోగులాంబ గద్వాల జిల్లా గౌరవ అధ్యక్షులు బాలరాజ్, జిల్లా అధ్యక్షులు గోపాల్, జిల్లా ప్రధానకార్యదర్శి వినోద్ కుమార్, మాజీ అధ్యక్షుడు సోమసుందర్ రెడ్డి, రామన్ గౌడ్ ఉపాధ్యాయ నాయకులు మరియు దాదాపు మూడు వందల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### మండలంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వంగూరు సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య విలువలతో సామాజిక న్యాయం పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదయ్య గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గఫూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రశేఖర్ మైనార్టీ అధ్యక్షులు కయ్యూమ్ వార్డు సభ్యులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు రేపు తెలంగాణా ఆల్ పెన్షనర్స్ రాష్ట్ర మహాసభలు -టాప్రా

**పాలమూరు సూర్య న్యూస్:** ఈనెల 29,30 తేదీల్లో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టాప్రా)రాష్ట్ర 6వ మహాసభలు హైదరాబాదులో బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగబోతున్నాయని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరులను చర్చించి పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణ రూపొందించడం కోసం రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్. కిష్టయ్య, కే. రామదాసు ఆదివారం ఒక ప్రకటన కోరారు. ఎన్సిసిపిఏ ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర కృష్ణ,మాజీ ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ నాగేశ్వర్, ఏ. నర్సిరెడ్డి, టీజీ ఈ జెఎసి నాయకులు ఎం. జగదీశ్వర్, ఇ. శ్రీనివాసరావు హాజరు కానున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని పెన్షనర్లు పాల్గొని విజయవంతం చేయాలని ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## జామ మసీద్ ఉపాధ్యక్షునికి ఘన సన్మానం



**పాలమూరు సూర్య న్యూస్:** మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని వంద సంవత్సరాలు చరిత్ర కలిగిన మొదటి జామియా మజీద్ ఉపాధ్యక్షులుగా ముహమ్మద్ జకీ అయినసందర్భంగా ఆయనను తెలంగాణ ఆల్ మే వా రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఫరూక్ హుస్సేన్ తన స్వగృహంలో శుభాకాంక్షలు తెలిపే ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ మహమ్మద్ జకీ గత 30 సంవత్సరాలుగా జమా మసీద్ అభివృద్ధికి పట్టణంలోని ఈద్గా అభివృద్ధికి విశేష కృషి చేశారని గత పాలకవర్గంలో ప్రధాన కార్యదర్శిగా పనిచేసీపాలకవర్గం సహాయంతో 90 లక్షల రూపాయలు ప్రజలతో సమీకరించి మసీదు అభివృద్ధికి అనేక అభివృద్ధి కార్య క్రమాలు చేపట్టినట్టుఆయనతెలిపారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వహీద్ షా ఖాద్రి మహమ్మద్ అలీ సన మహమ్మద్ కలుము దీన్ మహమ్మద్ నిజాముద్దీన్ ఎండి నయుం మరియు మొహమ్మద్ పాల్గొన్నారు.

## కొత్తకోట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపట్టిన ధర్నా



**కొత్తకోట, సూర్య న్యూస్ :** డిసెంబర్ 28 2025: కొత్తకోట గ్రామీణ ప్రాంతాల్లో వలసలను నివారించడం, పేదరికాన్ని తగ్గించడం, స్థానికంగానే ఉపాధి కల్పించడం కోసం యూపీఏ ప్రభుత్వం (మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ నాయకత్వంలో) ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. బీజేపీ ప్రభుత్వం ఈ పథకం పేరు నుండి 'మహాత్మా గాంధీ' పేరును తొలగించి, చరిత్రను మార్చే ప్రయత్నం చేస్తోందని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. కొత్తకోట పట్టణంలోని గాంధీ విగ్రహం ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు ఈ ధర్నా నిర్వహించారు. నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ఆక్ట్ 2005 ఉపాధి హామీ పథకం రూపొందింది. అనంతరం 2009లో దీనికి మహాత్మా గాంధీ పేరును జోడించి గా మార్చారు. ప్రస్తుతం ఈ పథకం పేరు మార్పుకు సంబంధించి రాజకీయంగా పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది అని నాయకులు ఆరోపిస్తున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పి కృష్ణారెడ్డి బోయేజ్, మిషేక్, సంధ వెంకటేష్ కార్యకర్తలు మండల ప్రజలు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల వద్ద శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన మల్లేష్ సుజాతకు తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మల్లేష్ సుజాత ను ఎమ్మెల్యే పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు, తక్షణసాయంగా 10వేల నగదును అందజేశారు. ఆయన వెంట ఆయన సోదరుడు వెంకట్ రెడ్డి, సురేందర్ రెడ్డి గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు తగదు

### - బిఆర్ఎస్ నాయకుల ఆరోపణ



**ఆత్మకూరు /మేజర్ న్యూస్:** మాజీ ఎమ్మెల్యే పై కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని టిఆర్ఎస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని రోడ్లు భవనాల అతిథి గృహం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే పై కాంగ్రెస్ పార్టీ నాయకులు అవాకులు చివాకులు చేయడాని ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. మొన్న అమరచింత పట్టణంలో విలేకరుల సమావేశంలో ఒక ఫోటో చూపించడం జరిగిందని, అది 2015లో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత మంత్రి పార్టీ మారినట్లు ఫోటో చూపించడం జరిగిందని ఆయన అన్నారు. దానికి ఇక్కడ మండల పార్టీ నాయకులు మార్ఫింగ్ ఫోటో అని తెలిపారు. మార్ఫింగ్ ఫోటో అనేది 2015లో ఏ వన్ అనేది అప్పుడు లేదని ,అప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న జలంధర్ రెడ్డి సాక్ష్యం అని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఖబర్దార్ అని అంటున్నారు ఎందుకోసమో మహిళలకు 2500 ఇస్తున్నందుకా ,రుణమాఫీ సగం మందిని కి ఇచ్చినందుకా ,రైతు భరోసా నిలుపుదల చేసినందుకా ,ఖబర్దార్ అని అంటున్నారు .అని ఆయన అన్నారు ఆరు గ్యారెంటీ లపై చర్చకు ఎక్కడైనా సిద్ధమేనని ఆయన తెలిపారు. ఆత్మకూరు అభివృద్ధి చెందాలని కోరిక అందరికీ ఉందని ఆత్మకూరుకు 15 ఏమి చేశారని ప్రశ్నిస్తున్నారని అంటున్నారు పట్టణము లోని పరమేశ్వర స్వామి చెరువుకు నీటి తెచ్చిన ఘనత రామ్మోహన్రెడ్డిదే అని అన్నారు లేకపోతే అది ఎడారిగా ఉండేదని గుర్తు చేశారు అదే చెరువులో సంవత్సరం అవుతుంది , ప్రస్తుత ప్రభుత్వం చేపలు వదలటం లేదని ఆయన అన్నారు. జూరాల కాల్వకు నీటి విడుదల లేదని అంటున్నారు అది అధికారులతో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ప్రకటన చేస్తే రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదు కావున ఆ విధంగా ప్రకటించాలని తెలిపారు. పట్టణంలో 50 పడకల ఆసుపత్రి మంజూరు చేయించినామని అంటున్నారు కానీ గతంలో 50 పడకల ఆసుపత్రి మంజూరుకు అనుకూలంగా ఉన్న హరీష్ రావు దగ్గర రెవెన్యూ డివిజన్ ప్రధాన ముఖ్య ఉద్దేశము ప్రధాన డిమాండ్ అని తెలిపినట్లు ఆయన తెలిపారు. జూరాల దగ్గర బ్రిడ్జ్ తేవడం సంతోషం అని ఆయన అన్నారు. కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏక వచనంతో మాట్లాడటం సరికాదని ఆయన సూచించారు. ప్రస్తుతం ఆత్మకూరు పట్టణంలో కొనసాగుతున్న కిడ్నీ పేషంట్లకు ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్ షెడ్ లో ఏర్పాటు చేయడం పేషంట్లకు ఇబ్బందికరంగా ఉంటుందని ఆయన తెలిపారు వేసవికాలంలో తీవ్ర ఇబ్బంది పడతారని కావున మంచి భవనం నిర్మించాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే నువ్వు ఖబర్దార్ నోరు అదుపులో పెట్టుకోవడం అని అనడం సరికాదని అన్నారు మరోసారి ఇలాంటి మాటలు మాట్లాడకూడదని సూచించారు. గతంలో పట్టణంలో మూడు గోదాముల ఏర్పాటు నియోజకవర్గంలో రెండు మునిసిపాలిటీల ఏర్పాటు, రోడ్లు డివైడర్లు ఏర్పాటు ,మరియు ఐఎఫ్సి డి సి నిధులనుండి డ్రైనేజీలు ,సిసి రోడ్లు నిర్మించడం జరిగిందని ఆయన తెలిపారు. డిగ్రీ కళాశాలలో మరియు వివిధ గ్రామాలకు రోడ్లు మంజూరు చేసి వేయడం జరిగిందని అది చిట్టెం రాంరెడ్డి యొక్క ఘనత అని ఆయన పేర్కొన్నారు. ఇచ్చిన హామీలు హామీలు చేయాలి. మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. మండల స్థాయి నాయకులు అంతవరకే మాట్లాడాలి అని సూచించారు.ప్రభుత్వం ఇదివరకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని మండల మాజీ మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు అన్నారు. ఇచ్చిన హామీలు దాటవేస్తున్నారని హామీలు మర్చిపోయారని వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రకటనలకే పరిమితం ప్రస్తుత ప్రభుత్వం ఈ ప్రాంతంలో ప్రకటనలకే పరిమితమైందని ఆత్మకూరు పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు జానకి రాములు అన్నారు. 123 కోట్లు 35 కోట్లు 15 కోట్లు అని చెప్పారు కానీ వాటికి టెంకాయలు కొట్టడమే తప్ప ఒక్క పిల్లలు కూడా తవ్విన పాపను పోలేదని ఆయన విమర్శించారు. మంత్రి రాజీనామా చేయాలి. ఇదివరకు ఆత్మకూరు మక్తల్ పట్టణాన్ని రెవెన్యూ డివిజన్ చేస్తానని చెప్పిన మంత్రి నేడు అమలు చేయలేదు కావున తమ పదవికి రాజీనామా చేయాలని టిఆర్ఎస్ పార్టీ నాయకులు చెన్నయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు రియాజ్ అలీ, మాజీ రేచింతల పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి, మా జీ కౌన్సిలర్ పోష న్న, వీరేశలింగం, కరే శ్రీను, దేవరపల్లి పాండు, మూలమల్ల షరీఫ్, సోంబాబు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**గోపాలపేట సూర్య :** గోపాలపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం దగ్గర కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మాత్మ గాంధీ ఇందిరా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేశారు స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు కాంగ్రెస్ పార్టీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి తాడిపర్తి సర్పంచి పేరి లోకా రెడ్డి వార్డ్ సభ్యుడు ధన్వాడ నాగరాజు ఉప సర్పంచ్ దేశి రామచంద్రయ్య వార్డ్ సభ్యులు గంధం వంశీకృష్ణ బండపల్లి కురుమూర్తి కందూర్ తిరుపతయ్య నాయకులు కొంకి వెంకటేష్ శివన్న కొంకి రమేష్ సుధాకర్ రావు శేఖర్ ఆంజనేయులు మేస్త్రి బాలయ్య వెంకటయ్య ఎండి బాల పీర్ కొంకలి కృష్ణయ్య బ్యాదరీ శాంతయ్య కవెల రాములు బాలయ్య కర్రోల శ్రీరాములు కొంకలి వెంకటేష్ చరణ్ కుమార్ కర్ణాకర్ కందూర్ చంద్రయ్య కురుమూర్తి జోగురాజు హసన్ కమ్మరి రాజు భాను బద్రు నాయక్ తదితరులున్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు



**అమరచింత, సూర్య న్యూస్:** కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకుని ఆదివారం అమరచింత మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎస్ఎం. అరుణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీని స్థాపించి పోరాటం చేసి భారత దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన కాంగ్రెస్ చరిత్ర గణనీయమని కొనియాడారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ బలోపేతంకై సైనికుల కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్, మండల అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ తౌఫిక్, మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు దేవరకొండ మోహన్, పోసిరి గారి విష్ణు, నాయకులు తిరుమలేష్, శ్యామ్, ప్రకాశం, హనుమంతు నాయక్, లక్ష్మీకాంతరెడ్డి, శ్రీధర్, బాలరాజ్, దేవరాజ్, వీరేష్ గౌడ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్

వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి, కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం

నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,

జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757